క్లుప్తంగా

ముందస్తు సంక్రాంతి వేడుకలు



సంక్రాంతి ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ఆళ్లగడ్డ: సంక్రాంతి ముందస్తు వేడుకలను పురస్కరించుకుని అపుంస ఆళ్లగడ్డ యూనిట్ ఆధ్వర్యంలో విశ్వశాంతి విద్యానికేతన్ కరస్పాండెంట్ శ్రీనాథ్‌రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అపుంస అధ్యక్షుడు అమీర్‌బాషా, ఉపాధ్యాయులు వరలక్ష్మి, నాగలక్ష్మి, సుహాసిని, రేణుక, రాజేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

భవిత కేంద్రానికి మంచాలు విరాళం



విరాళాలను స్వీకరిస్తున్న ఎంఈఓ

శిరివెళ్ల: స్థానిక భవిత కేంద్రానికి మంగళవారం దాతలు మంచాలను విరాళంగా అందజేశారు. నెహ్రూ నగర్‌కు చెందిన పలువురు దాతలు రూ.10 వేల విలువ చేసే 5 మంచాలను ఎంఈఓ శంకరప్రసాదుకు అందజేశారు. కార్యక్రమంలో 2వ ఎంఈఓ నాగార్జునరెడ్డి, సీఆర్పీ అన్సర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక



గురుతేజకు బహుమతిని అందజేస్తున్న దృశ్యం

ఆళ్లగడ్డ: స్థానిక ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సరం చదువుతున్న గురుతేజ ఇటీవల విశాఖపట్నంలో జరిగిన జూనియర్ బాల్‌బాడ్మింటన్ పోటీల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా మంగళవారం కళాశాల చైర్‌పర్సన్ హేమలతారెడ్డి, కళాశాల గౌరవ అధ్యక్షుడు నరసింహారెడ్డిలు విద్యార్థిని అభినందించి జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరామిరెడ్డి, ప్రభుత్వ ఫిజికల్ డైరెక్టర్లు బాబు, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవజీవన్ పాఠశాల తనిఖీ



విద్యార్థులకు దుప్పట్లను అందజేస్తున్న మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు

నంద్యాల(వ్యవసాయం): నవజీవన్ బధిరుల పాఠశాలను మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వినికిడి లోపం పరీక్షలను జడ్జి పరిశీలించారు. అనంతరం పాఠశాల ఆవరణం, తరగతి గదులు, విద్యార్థులకు అందే స్కాలర్‌షిప్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు పట్టిక, హాస్టల్ వసతులను పరిశీలించి వార్డెన్‌కు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు లయన్స్ క్లబ్ సహకారంతో దుప్పట్లను పంపిణీ చేశారు.

ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజన సేవ

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని వెల



వాహన సేవలను శుభ్రం చేస్తున్న దృశ్యం

సిన వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం మన ఊరు, మనగుడి, మన బాధ్యత సభ్యుల ఆధ్వర్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజన(గుడిని శుభ్రం చేయడం) సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సభ్యులు హరికృష్ణ, వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలోని ఉత్సవ మూర్తులను, నవగ్రహాలు, ఆలయ పరిసరాలు, వాహన సేవలను శుభ్రం చేయడం జరిగిందన్నారు.

సులభరీతిలో బోధన చేయాలి

నంద్యాల(న్యూటౌన్): సులభ రీతిలో విద్యా బోధన చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశికళ సూచించారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ అమృత విశ్వవిద్యాలయం పీఠం నుంచి పాల్గొన్న అధ్యాపకులందరూ బెస్ట్ స్కిల్స్ ద్వారా విద్యార్థులకు విద్యాబోధనలు చేయాలన్నారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్లు విజయానంద్, డాక్టర్ రమేష్ కుమార్, జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్ అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధుల మూగనోము!

- నివేదికలు వినిపించిన అధికారులు
- సమస్యలపై గొంతెత్తని ప్రజా ప్రతినిధులు
- సాఫీగా సర్వ సభ్య సమావేశం



సమావేశంలో ఖాళీగా ఉన్న కుర్చీలు



సర్వ సభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ

రుద్రవరం: మండల సర్వ సభ్య సమావేశం అంటే ప్రశ్నలు, జవాబులతో వాడీవేడిగా సాగేది. మండలంలో నెలకొన్న సమస్యలపై ప్రజా ప్రనిధులు అధికారుల మధ్య వాగ్వాదాలు చోటుచేసుకునేవి. కానీ రుద్రవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలస్వామి అధ్యక్షతన ఎంపీడీఓ భాగ్యలక్ష్మి మంగళవారం నిర్వహించిన సర్వ సభ్య సమావేశం ఇందుకు విరుద్ధంగా సాగింది. సమావేశానికి వచ్చిన ప్రజాప్రజా ప్రతినిధులు సమస్యలు లేవనెత్తకపోవడంతో వివిధ శాఖల అధికారులు తూతూ మంత్రంగా తమ నివేదికలను చదివి వినిపించారు. విద్యాశాఖ నుంచి ఎంఈఓ కోటయ్య, వ్యవసాయంపై ఏఈఓ రాజు, పశుపోషణపై డాక్టర్ మనోరంజన్ ప్రతాప్, హౌసింగ్‌పై ఏఈ నాగరాజు, ఐసీడీఎస్‌పై లక్ష్మీదేవి, పంచాయతీరాజ్‌పై ఏఈ కమాల్ సాహెబ్, మైనర్ ఇరిగేషన్‌పై ఏఈ రఘురాం ఇలా వివిధ శాఖల అధికారులు వచ్చామా నివేదికలు చదివా మా వెళ్లామా అన్న చందంగా సాగింది. నర్సాపురం ఎంపీటీసీ కిరణ్ మాత్రం తమ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆర్అండ్‌బీ రోడ్డు పక్కనే ఉందని ఆ రోడ్డుపై వాహనాల రాక పోకలు అధికంగా ఉన్నాయని విద్యార్థులు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు స్పీడు బ్రేకర్లు వేయించాలని కోరారు. సర్వ సభ్య సమావేశానికి పలు శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు గైర్హాజరు కావడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి.

చదువుతోపాటు క్రీడలు ముఖ్యం

ఆళ్లగడ్డ: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని ఎన్‌ఫోర్స్‌మెంట్ మాజీ డైరెక్టర్ నాగస్వరం నరసింహం సూచించారు. మండలంలోని పేరాయిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం మంగళవారం ఆయన సాఫ్ట్‌బాల్ కిట్‌ను అందజేశారు. అనంతరం నరసింహం మాట్లాడుతూ ఉద్యోగాలు, ఉన్నత చదువులకు స్పోర్ట్స్ కోటా ఉపయోపడుతుందన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు. 10వ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షల్లో మంచి ఫలితాలు తీసుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్



సాఫ్ట్‌బాల్ కిట్లను బాలికలకు అందజేసిన మాజీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్

ఎం శేషశయనరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు కుమార్, షాషావలి పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించుకోండి



మాట్లాడుతున్న తహసీల్దార్

ఉయ్యాలవాడ: రైతులు భూ సమస్యలను గ్రామసభల ద్వారా పరిష్కరించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండలంలోని రూపనగుడి, గోవిందపల్లె గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. రీ సర్వేలో నెలకొన్న కొలతల్లో తేడాలు, సర్వే నంబర్లలో మార్పులు, విస్తీర్ణంలో సమస్యలపై గ్రామసభలో రైతులు అర్జీలు అందజేశారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ విజయలక్ష్మి, వీఆర్‌ఓలు వెంకటలక్ష్మి, దస్తగిరిబాబు పాల్గొన్నారు.

వివేకానందుడిని ఆదర్శంగా తీసుకోవాలి

నంద్యాల(వ్యవసాయం): విద్యార్థులు స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవలు అందించాలని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి సూచించారు. మంగళవారం కళాశాలలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని యువజన, సర్వీసుల శాఖ సెట్కూరు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ వివేకానందుడు చిన్న వయస్సులోనే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రేరు ప్రఖ్యాతలు సంపాదించారని, భారతదేశ ఔన్నత్యాన్ని, గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా చాటి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న రామకృష్ణారెడ్డి

చెప్పారన్నారు. జిల్లా ఉపాధి కల్పన అధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనను వివేకానందుడు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ శ్యాంబాబు, రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు విస్తృత పరచాలి

నంద్యాల(వ్యవసాయం): గ్రామీణ ప్రాంతాల్లో పోస్టల్ సేవలను మరింత విస్తరింపజేయాలని పోస్టల్ సూపరింటెండెంట్(నంద్యాల డివిజన్) జనార్దన్‌రెడ్డి గ్రామీణ తపాలా సిబ్బందికి సూచించారు. మంగళవారం స్థానిక కాళికాంబ దేవాలయంలో గ్రామీణ తలాపా సిబ్బందికి సీఎస్‌సీ(కామన్ సర్వీసెస్ సెంటర్) సెంటర్ గురించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసు అందించే పథకాలను ప్రజలను భాగస్వామ్యం చేయడం పోస్టాఫీసు సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు తెలియజేయడమే సమావేశం ఉద్దేశమన్నారు. అనంతరం మెరుగైన సేవలు అందించిన గ్రామీణ తపాలా సిబ్బందికి మెమెంటోలు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది సత్యనారాయణ రావు, జయకృష్ణ, నరసింహులు, శేషిరెడ్డి పాల్గొన్నారు.

క్రీడాదుస్తుల పంపిణీ



దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నంద్యాల(న్యూటౌన్): ఈనెల 17, 18, 19 తేదీల్లో మదనపల్లెలో జరిగే సబ్‌జూనియర్ హాకీ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేసినట్లు హాకీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు చాణిక్యరాజు, నంద్యాల జాయింట్ సెక్రటరీ దివాకర్, కెనడీ తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ హాకీ పోటీలకు ఎంపికైన 18 మంది క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. హాకీ అసోసియేషన్ నాయకులు మాణిక్యరాజు, విల్సన్, శ్రావణ్, శివ, తదితరులు పాల్గొన్నారు.

సేవలు సరళతరం చేసేందుకే కార్యాలయాల విభజన



తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి ఫరూక్

నంద్యాల(అర్బన్): జిల్లా కేంద్రమైన తర్వాత జనాభా అధికమవడంతో రెవెన్యూ సేవలు సరళీకృతం చేసేందుకే తహసీల్దార్ కార్యాలయాల విభజన చేపట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. స్థానిక అర్బన్ తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటైన రూరల్ తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం కలెక్టర్ రాజకుమారి, జేసీ విష్ణుచరణ్‌లతో కలిసి ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి అన్ని కార్యాలయాలు ఒకే చోటుకు తీసుకువస్తే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మండలంలో 20 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, భూ సంబంధిత దరఖాస్తులు, ఇతర సర్వీసులకు సంబంధించిన అంశాలు అధికంగా ఉన్న నేపథ్యంలో నంద్యాల రూరల్ మండల ఏర్పాటుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. అనంతరం మండల కార్యాలయ ఆవరణలో మంత్రి, కలెక్టర్ మొక్కలు నాటారు.

విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి ఎలా వస్తారు

నంద్యాల(న్యూటౌన్): విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రానికి దేశ ప్రధాని రావడం తగదని పీఎం మోడీ గో బ్యాంక్ అంటూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామచంద్రుడు, తోట మద్దులు, సీఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌లు మాట్లాడుతూ ఏపీకి పార్లమెంట్‌లో ప్రత్యేక హోదా, కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు, విశాఖ పట్నంలో రైల్వే జోన్ ఏర్పాటు చేస్తామని చెప్పి హామీలను నెరవేర్చకుండా రాష్ట్రానికి రావడం సీపీఎం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాన్ని



07ఎన్‌డీఎల్ 06: కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

అభివృద్ధి చేస్తామని ఎన్నికల్లో ఇస్తున్న మాటలను ఎన్నికల తర్వాత కేంద్రంపై పోరాటం చేయకుండా రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్యంగా పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఎం కమిటీ సభ్యులు నరసింహ, జిల్లా కార్యదర్శి బాలవెంకట్, మహమ్మద్‌గౌస్, వెంకటలింగం, జైలాన్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 13వ తేదీకి వాయిదా

ఆత్మకూరు: కర్నూలు జిల్లా కేంద్రంలోని యాదవ హాస్టల్‌లో ఈనెల 12న నిర్వహించనున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 13వ తేదీకి వాయిదా వేసినట్లు యాదవ హాస్టల్ పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు పోలకల్ నాగేశ్వరరావు, యనగండ్ల శ్రీనివాసులు, చెన్నుపాడు రామకృష్ణ, గుమ్మడాపురం శ్రీనివాసులు, నాగరాజు మంగళవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. యాదవ హాస్టల్ నిర్మాణంలో ప్రముఖపాత్ర పోషించిన లక్ష్మణదాస్ సతీమణి, భూదాత సావిత్రమ్మ ఇటీవల మరణించారని, ఆమె సంతాప సభ 12న ఉండటంతో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అదే రోజు నిర్వహించుకోవడం భావ్యం కాదని భావించి మరుసటి రోజుకు వాయిదా వేశామన్నారు. ఈ విషయాన్ని యాదవ హాస్టల్ పూర్వ విద్యార్థులు, యాదవ సంఘం నాయకులు గమనించాలని కోరారు.

రేపు మండల సర్వసభ్య సమావేశం

ఉయ్యాలవాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 9న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ బుడ్డా భాగ్యమ్మ అధ్యక్షతన సమావేశం జరుగుతుందన్నారు.

– **దొర్నిపాడు:** ఈనెల 9న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సావిత్రి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ అమర్‌నాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగే సమావేశానికి అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.


ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలి



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి

ఆళ్లగడ్డ: ప్రస్తుత అహారపు అలవాట్లను దృష్టిలో ఉంచుకోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి శైలజ సూచించారు. మంగళవారం పట్టణంలోని మేజిస్ట్రేటు కోర్టు భవన సదుపాయం వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది, అడ్వకేట్‌లకు కర్నూలు కిమ్స్ వైద్యశాల గుండెనిపుణులు ప్రవీణ్ ఉచితంగా వైద్య చికిత్సలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలకోసారి వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. గుండెజబ్బులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకొని శారీరక శ్రమ తప్పనిసరిగా చేయాలన్నారు. అనంతరం ఉచితంగా బీపీ, షుగర్‌తోపాటు ఈసీజీ, అవసరం అయిన వారికి ఏకో2డీ పరీక్షలు నిర్వహించారు. రిటైర్డ్ జడ్జీలు కాశీభట్ల శివప్రసాద్, శివనాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు శివరామిరెడ్డి, నీలకంఠం, శ్రీనాథ్‌రెడ్డి, హెచ్‌ఎం ప్రభాకర్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

నందీశ్వరునికి ప్రత్యేక పూజలు



శనగల బసవన్నకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైలమహాక్షేత్రంలోని స్వామి అమ్మవార్ల ఆలయ ప్రాంగణంలోని శనగన బసవన్నగా పేరుపొందిన నందీశ్వరునికి, శ్రీశైలక్షేత్రపాలకునిగా ప్రసిద్ధిగాంచిన బయలు వీరభద్ర స్వామి వారికి మంగళవారం సందర్భంగా శాస్త్రోక్తంగా ఆలయ అధికారులు, అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. ప్రదోషకాల సమయంలో క్షేత్రపాలకుడైన వీరభద్రునికి నందీశ్వరునికి పంచామృతాలతో అభిషేకాది అర్చనలను నిర్వహించారు. ఆరంభ పూజల్లో భాగంగా లోక క్షేమాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. అనంతరం కార్యక్రమాలు నిర్విఘ్నంగా జరిగేందుకు గణపతి పూజను చేశారు.

కోలుకోలేక వృద్ధుడి మృతి

మహానంది: ట్రాక్టర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న డమాల పాములేటి(72) కోలుకోలేక మంగళవారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన పాములేటి నంద్యాలకు వెళ్లి పనులు ముగించుకుని స్కూటర్‌పై ఇంటికి వస్తున్న క్రమంలో బుక్కాపురం సమీపంలోని చెరువు వద్ద సోమవారం ఓ ట్రాక్టర్ ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించగా అక్కడ కోలుకోలేక మృతి చెందాడు

ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలి

ఆళ్లగడ్డ: ప్రస్తుత అహారపు అలవాట్లను దృష్టిలో ఉంచుకోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యాన్ని పదిలంగా ఉంచుకోవాలని సీనియర్ సివిల్‌జడ్జి శైలజ సూచించారు. మంగళవారం పట్టణంలోని మేజిస్ట్రేటు కోర్టు భవన సదుపాయం వద్ద బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టు సిబ్బంది, అడ్వకేట్‌లకు కర్నూలు కిమ్స్ వైద్యశాల గుండెనిపుణులు ప్రవీణ్ ఉచితంగా వైద్య చికిత్సలు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలకోసారి వైద్యపరీక్షలు చేయించుకోవాలన్నారు. గుండెజబ్బులతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ఆహారపు అలవాట్లను మార్చుకొని శారీరక శ్రమ తప్పని సరిగా చేయాలన్నారు. అనంతరం ఉచితంగా బీపీ, షుగర్



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి

తోపాటు ఈసీజీ, అవసరం అయిన వారికి ఏకో2డీ పరీక్షలు నిర్వహించారు. రిటైర్డ్ జడ్జీలు కాశీభట్ల శివప్రసాద్, శివనాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు శివరామిరెడ్డి, నీలకంఠం, శ్రీనాథ్‌రెడ్డి, హెచ్‌ఎం ప్రభాకర్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఇష్ట పడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యం

- డీఈఓ జనార్దన్‌రెడ్డి

శిరివెళ్ల: ఇష్ట పడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధ్యమని డీఈఓ జనార్దన్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం యర్రగుంట్ల జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్‌ను తనిఖీ చేశారు. ఉదయం 8.30 గంటలకు పాఠశాలకు చేరుకుని విద్యార్థులు, టీచర్లతో మాట్లాడారు. వంద రోజుల ప్రణాళికపై ఆరా తీశారు. వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని టీచర్లకు సూచించారు. అనంతరం వంట గది, బాతు రూంలను పరిశీలించారు.



యర్రగుంట్లలో పదవ తరగతి విద్యార్థుల స్టడీ క్లాస్‌ను పరిశీలిస్తున్న డీఈఓ

పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఉయ్యాలవాడ: స్థానిక మోడల్‌స్కూల్‌లో మంగళవారం పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను డీఈఓ జనార్దన్‌రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా కౌన్సిలర్ నాగేశ్వరరావు, మండల శాఖ అధ్యక్షుడు మహబూబ్ పీరా, చంద్రశేఖరయ్య, శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో క్యాలెండర్‌తోపాటు డైరీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు ఉపయోగపడేలా అన్ని జీఓలు పొందుపరచి పక్కాగా క్యాలెండర్ రూపొందించడం అభినందనీయమన్నారు. ఎంఈఓలు అనురాధ, వీరప్రతాప్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

సత్తా చాటిన గురురాఘవేంద్ర విద్యార్థులు



ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు

నంద్యాల(న్యూటౌన్): జిల్లా కేంద్రంలోని శ్రీగురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్‌లో మరోసారి రాష్ట్రస్థాయిలో చరిత్ర చాటినట్లు సెంటర్ చైర్మన్ దస్తగిరిరెడ్డి, డైరెక్టర్ మౌలాలిరెడ్డి తెలిపారు. గ్రామీణ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను మంగళవారం కోచింగ్ సెంటర్‌లో వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సెంటర్‌లో శిక్షణ పొంది ఐబీపీఎస్, ఆర్‌ఆర్‌బీ పీఓలో 151 మంది, ఐబీపీఎస్ ఆర్‌ఆర్‌బీ క్లర్క్‌లో 121 ఉద్యోగాలు సాధించారని తెలిపారు.

దాడి చేసిన వారిని శిక్షించాలి

నంద్యాల(న్యూటౌన్): తమ్మరాజులపల్లె అంగన్‌వాడీ టీచర్‌పై దాడి చేసిన వారిని అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలవెంకట్, ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మలమ్మ, సునితలు డిమాండ్ చేశారు. మంగళవారం మధ్యాహ్నం తమ్మరాజులపల్లెలో అంగన్‌వాడీ సెంటర్‌లో టీచర్ జయలక్ష్మి విధులు నిర్వహిస్తున్న సమయంలో ఓ వ్యక్తి మద్యం తాగి వచ్చి దాడి చేయడం తగదన్నారు.



అంగన్‌వాడీ టీచర్‌ను పరామర్శిస్తున్న దృశ్యం

వైభవంగా అష్టాదళ పాదపద్మారాధన సేవ



అష్టాదళ పాదపద్మారాధన సేవలో శ్రీవెంకటేశ్వర స్వామి, శ్రీకాళికాంబదేవి

నంద్యాల(వ్యవసాయం): పట్టణంలోని సంజీవనగర్ రామాలయంలో వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామికి ధనుర్మాసాన్ని పురస్కరించుకొని మంగళవారం వేదపండితుల ఆధ్వర్యంలో అష్టాదళ పాదపద్మారాధన సేవ నిర్వహించారు. తెల్లవారుజామునే సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామి వారిని పట్టువస్త్రాలచే అలంకరించారు. అనంతరం 108 బంగారు పుష్పాలచే స్వామి వారికి అష్టోత్తర నామావళి నిర్వహించారు. మహామంగళ హారతులు ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో వేదపండితుడు శ్రీకాంత్‌శర్మ, సూరయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే శ్రీకాళికాంబ చంద్రశేఖరస్వామి దేవస్థానంలో కాళికాంబ దేవికి ఉదయాన్నే సుప్రభాతసేవ, పంచామృతాభిషేకాలు నిర్వహించి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ఒడి బియ్యం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం 108 వెండి పుష్పాలచే అమ్మవారికి అష్టాదళ పాదపద్మారాధన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహామంగళ హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మినారాయణ, వేదపండితులు రాఘవేంద్ర, మరణాచారి, ఆరవేటి వాసు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ఉద్యోగులుగా గుర్తించేంత వరకు పోరాడతాం

నంద్యాల(న్యూటౌన్): అంగన్‌వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించే వరకు పోరాటం చేస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకన్న, జిల్లా అధ్యక్షురాలు వసుంధర దేవి, చంద్రకళ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మె నోటీసు ఇచ్చి 42 రోజులు గడుస్తున్నా ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తుండటం తగదన్నారు. అధికారంలోకి వచ్చి 5 నెలలు దాటినా సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. ఇప్పటికైనా జీతాలు పెంచాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, మట్టి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న దృశ్యం

ఖర్చులకు రూ.20 వేల, మరణిస్తే ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన వర్కర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఇనామ్ భూముల పరిశీలన

మహానంది: నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామంలోని మహానందీశ్వరస్వామి దేవస్థానానికి చెందిన భూములను ఈఓ నల్లకాలువ శ్రీనివాసరెడ్డి, ఏఈఓ ఎరమల మధు, సిబ్బంది పరిశీలించారు. మంగళవారం కొత్తపల్లె గ్రామానికి చేరుకుని 36 ఎకరాల ఇనామ్ భూములను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈఓ మాట్లాడుతూ మహానందీశ్వరస్వామి దేవస్థాన భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు.



భూములు పరిశీలిస్తున్న ఈఓ, ఏఈఓ

కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వండి

- నంద్యాల ఎల్‌డీఎం రవీంద్ర

వెలుగోడు: స్థానిక స్టేట్ బ్యాంకు, ఏపీజీబీ, కెనరా, కేడీసీసీ బ్యాంకు మేనేజర్‌లను మంగళవారం కలిసి కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వాలని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ నంద్యాల జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రవీంద్ర కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు పంట రుణం పొందని కౌలు రైతులు వెంటనే సేవింగ్ ఖాతా ఉన్న సంబంధిత బ్యాంక్‌ల్లో అప్లికేషన్ అందించి పంట రుణాలు పొందాలని రైతులను కోరారు. ఈనెల 8, 9వ తేదీలలో అన్ని గ్రామాల్లో కౌలు పంట రుణాల కోసం సదస్సు నిర్వహిస్తున్నామని, రైతులు సదస్సులను ఉపయోగించుకోవాలని సూచించారు. కౌలు రైతులు తమ ఆధార్ సీసీఆర్సీ–కౌలు గుర్తింపు కార్డు తీసుకొని సదస్సులో పాల్గొన్న బ్యాంకు కరెస్పాండెంట్‌కి అందజేయాలన్నారు.



బ్యాంకు మేనేజర్‌తో మాట్లాడుతున్న అధికారులు